ప్రవక్త ముహమ్మద్ صلى الله عليه وسلم తన సజ్దాలో ఇలా ప్రార్థించేవారు: "అల్లాహ్మ్మగ్ఫిర్లీ దంబీ కుల్లహు;దిఖ్ఖహు వజిల్లహు; వ అవ్వలుహు, వ ఆఖిరహు; వ అలానియ్యతహు, వ సిర్రహు. (ఓ అల్లాహ్! నా మొత్తం పాపాలను క్షమించు — అవి చిన్నవైనా, పెద్దవైనా, మొదటివైనా, చివరివైనా, ప్రత్యక్షంగా చేసినవైనా, రహస్యంగా చేసినవైనా

అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: ప్రవక్త ముహమ్మద్ صلى الله عليه وسلم తన సజ్దాలో ఇలా ప్రార్థించేవారు: "అల్లాహ్మ్మగ్ఫిర్లీ దంబీ కుల్లహు;దిఖ్ఖహు వజిల్లహు; వ అవ్వలుహు,
వ ఆఖిరహు; వ అలానియ్యతహు, వ సిర్రహు. (ఓ అల్లాహ్! నా మొత్తం పాపాలను క్షమించు — అవి చిన్నవైనా, పెద్దవైనా, మొదటివైనా, చివరివైనా, ప్రత్యక్షంగా చేసినవైనా,
రహస్యంగా చేసినవైనా."
[ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సజ్దాలో దుఆ చేస్తూ ఇలా పలికేవారు: "(అల్లాహహుమ్మగ్ఫిర్లీ దంబీ) అంటే ఓ అల్లాహ్! నా పాపాలను క్షమించు" అని అర్థం: నా పాపాలను దాచిపెట్టు (ఈ ప్రపంచంలోనూ మరియు పరలోకంలోనూ), వాటి ప్రభావం నుండి నన్ను రక్షించు, వాటిని పూర్తిగా మాఫీ చేయి, నన్ను క్షమించు, నాపై దయ జూపు; (కుల్లహు) "అన్నీ" అంటే: చిన్నవి, తక్కువ సంఖ్యలో ఉన్నవి (దిక్కహ్ = చిన్నవి, తక్కువవి); పెద్దవి, ఎక్కువ

సంఖ్యలో ఉన్నవి (వజిల్లహు = పెద్దవి, ఎక్కువవి); (أولـه وآخـره (మొదటి పాపం నుండి చివరి పాపం వరకు, మధ్యలో ఉన్నవన్నీ; (عالنيته وسره (బహిరంగంగా జరిగినవి అయినా, రహస్యంగా జరిగినవి అయినా (ఎవరూ చూడని చోట) అవి నీకు తప్ప ఇంకెవ్వరికీ తెలియవు; నీవు పరమ పవిత్రుడవు.

https://www.sunnah.global/hadeeth/te/show/5470